మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 104
పేజీలు : 3

గురువారం 06.11.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## కర్నాటకలో రోడ్డు ప్రమాదం

### ముగ్గురు తెలంగాణ వాసుల మృతి




**టీ మీడియా, నవంబర్ 5, కర్నాటక :** వారంతా దైవ దర్శనానికి వెళ్ళారు.. అక్కడ దర్శనం అనంతరం కారులో ఇంటికి బయలుదేరారు.. ఈ క్రమంలోనే ఊహించని రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. దీంతో కారులోని ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. కర్నాటకలో జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తెలంగాణవాసుల మృతి చెందారు.. ఈ ఘటన కర్ణాటకలోని హల్లిఖేడ్‌లో జరిగింది. వ్యాను, కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురు తెలంగాణ వాసులు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. ఈ రోడ్డు ప్రమాదంలో నవీన్ (40), రాచప్ప (45), కాశీనాథ్ (60) అక్కడికక్కడే మరణించారు. వీరంతా గణగాపూర్ దత్తాత్రేయ ఆలయానికి వెళ్లారు. అక్కడ దర్శనం అనంతరం కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కారు వ్యాన్ ముందు భాగం నుజ్జు నుజ్జయింది.సమచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## నేడు బీహార్

# తొలి విడత సమరం



- 1,314 మంది అభ్యర్థులు
- 3.75కోట్ల మంది ఓటర్లు
- సమరానికి అంతా రెడీ






**టీ మీడియా, నవంబర్ 4,ఢిల్లీ బ్యూరో :** బిహార్ తొలి విడత సమరానికి రంగం సిద్ధమైంది. 243 స్థానాలకుగాను తొలి దశలో 121 నియోజకవర్గాలకు గురువారం ఓటింగ్ జరగనుంది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. అధికారం నిలబెట్టుకోవాలని పావులు కదుపుతున్న బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే, మళ్లీ సీఎం పీఠం దక్కించుకోవాలని సర్వశక్తులు ఒడ్డుతున్న %=జీణ% నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ మధ్య గట్టిపోటీ నెలకొంది. అయితే రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సారథ్యంలోని జనసురాజ్ పార్టీ తొలిసారి బిహార్ బరిలో దిగింది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ప్రభావంపై ఉత్కంఠ నెలకొంది.

**1,314 మంది అభ్యర్థులు- 3.75కోట్ల మంది ఓటర్లు**

బిహార్? 243 నియోజకవర్గాలు ఉండగా 18జిల్లాల పరిధిలోని 121 స్థానాలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటలకు ప్రారంభం కానున్న ఓటింగ్, సాయంత్రం 6గంటలకు ముగియనుంది. భద్రతా కారణాలతో సిమ్రిబఖ్తియార్‌పుర్, మహిషి, తారాపుర్, ముంగర్, జమల్‌పుర్, సూర్యగర్హ్ నియోజకవర్గంలోని 56 పోలింగ్ బూత్‌ల్లో ఓటింగ్ సాయంత్రం 5గంటలకే ముగియనుంది. తొలి విడతలో 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా 3.75కోట్ల మంది బిహారీలు వారి భవితవ్యాన్ని తేల్చనున్నారు. అందులో 122 మంది మహిళా అభ్యర్థులు కాగా జన్ సురాజ్ పార్టీ తరఫున ఓ ట్రాన్స్‌జెండర్ కూడా బరిలో ఉన్నారు. తొలి విడతలో ఓటువేయనున్న 3.75 కోట్లమంది కోసం కేంద్ర ఎన్నికల సంఘం 45వేల 341పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో 36వేల 733 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. 10.72లక్షల మంది తొలిసారి ఓటు వేయనున్నారు.

ఈ విడతలో ఎన్డీయే భాగస్వామ్యపక్షం జేడీయూ అత్యధికంగా 57 స్థానాల్లో పోటీ చేస్తుండగా బిజెపి నుంచి 48 మంది, ఎల్ జె పి తరఫున 14 మంది, రాష్ట్రీయ లోక్‌మోర్చా తరఫున ఇద్దరు బరిలో ఉన్నారు. మహాగఠ్‌బంధన్‌కు సంబంధించి ఆర్ జె డి అత్యధికంగా 73చోట్ల పోటీచేస్తుండగా కాంగ్రెస్ నుంచి 24మంది, సి పి ఐ-ఎంఎల్ 14 మంది రంగంలో ఉన్నారు. తొలిసారి బిహార్ ఎన్నికల బరిలో దిగిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సారథ్యంలోని జన్‌సురాజ్ పార్టీ నుంచి 119 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. రాజపకర్, బచ్వారా, బెల్దార్, గౌరాబౌరం, బిహార్ షరీఫ్ స్థానాల్లో మహాగఠ్‌బంధన్‌లోని భాగస్వామ్య పార్టీలైన ఆర్జేడీ, కాంగ్రెస్, వీఐపీ, సీపీఐ కూటమి అభ్యర్థులతో పరస్పరం తలపడుతున్నాయి.

**బరిలో 16 మంది మంత్రులు**

బిహార్ తొలి విడతలో ప్రధాన కూటముల తరఫున పలువురు ప్రముఖులు బరిలో ఉన్నారు. నీతీశ్‌కుమార్ సర్కార్‌లోని 16 మంది మంత్రులు మరోసారి తమ అదృష్టం పరీక్షించుకుంటున్నారు. అందులో ఉపముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాసహా బీజేపీకి చెందిన 11మంది మంత్రులు ఉన్నారు. సామ్రాట్ చౌదరీ తారాపుర్ నుంచి, విజయ్‌కుమార్ సిన్హా లఖిసరాయ్ నుంచి పోటీ చేస్తున్నారు. మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి, ఆర్జేడీ అగ్రనేత తేజస్వీయాదవ్ మూడోసారి రాఘోపుర్ నుంచి బరిలో నిలిచారు. ఆయన సోదరుడు, మాజీమంత్రి తేజ్‌ప్రతాప్‌యాదవ్ మహువా నుంచి పోటీచేస్తున్నారు. రఘునాథ్‌పుర్‌లో రాజకీయనేతగా మారిన గ్యాంగ్‌స్టర్ దివంగత మహ్మద్ షాబుద్దీన్ కుమారుడు ఒసామా సాహబ్ ఆర్జేడీ తరఫున పోటీ చేస్తున్నారు. నలందలో జేడీయూ తరఫున ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన శ్రవణ్‌కుమార్ ఎనిమిదోసారి రంగంలో ఉన్నారు. తొలిసారి ఎన్నికల బరిలో దిగిన జానపద కళాకారిణి మైథిలీ ఠాకూర్ బీజేపీ అభ్యర్థిగా అలీనగర్ నుంచి, కేసరిలాల్ యాదవ్‌గా సుపరిచితుడైన భోజ్‌పుర్ నటుడు-గాయకుడు శత్రుఘన్ యాదవ్ చాప్రా నుంచి పోటీలో ఉన్నారు.ఈనెల 11న మిగతా 122స్థానాలకు రెండోవిడతలో పోలింగ్ జరగనుంది. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ తర్వాత తొలిసారి బిహార్‌లో ఎన్నికలు జరుగుతున్నాయి. 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 125 స్థానాలు గెలుపొంది అధికారం చేపట్టగా మహాగఠ్‌బంధన్ 110సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో

# క్యూఆర్ కోడ్

### నకిలీ మందులకు చెక్



**టీ మీడియా, నవంబర్ 5, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం ఏటా రూ.500 కోట్ల విలువైన ఔషధాలను కొనుగోలు చేస్తుండగా ఏటా పెద్ద మొత్తంలో మందులు గడువు తీరి వృథా అవుతున్నాయి. రాష్ట్రంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (పల్లె దవాఖానా)ల నుంచి మొదలుకొని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా, జిల్లా, బోధనాసుపత్రులు దాదాపు 6,300 వరకు ఉన్నాయి. అన్ని చోట్లా క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో మందుల వివరాలు తెలుసుకునేలా సరికొత్తగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నారు.

**సిబ్బంది కొరతను అధిగమించవచ్చు**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఓపీ రోగులకు ఇచ్చే స్లిప్‌పై తాజా విధానంలో క్యూఆర్ కోడ్ రానుంది. రోగికి రాసే మందుల వివరాలను దాని ఆధారంగా డాక్టర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆ ప్రకారం ఫార్మసిస్టు మందులు ఇస్తారు. రోగి మళ్లీ ఆసుపత్రికి వచ్చినప్పుడు ఆ క్యూఆర్ కోడ్‌ను స్కాన్? చేస్తే దాని ఆధారంగా గతంలో వాడిన మందుల వివరాలు మొత్తం తెలుస్తాయి.

**ఏ వ్యాధితో ఎవరూ బాధపడుతున్నారో తెలిసిపోతుంది**

దీంతోపాటు ఏ ఆసుపత్రిలో ఏ తరహా ఔషధాలు ఇస్తున్నారు. ఎక్కడెక్కడ కొరత ఉంది ఏదైనా ఒక మండలం లేదా జిల్లాలో కిడ్నీ లేదా గుండెవ్యాధి తదితర సమస్యలతో ఎంత మంది బాధపడుతున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్ బాధితులు ఏ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నారో సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుంది.

**సర్కారు ఆమోదం అనంతరం అమలులోకి**

ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత ఉన్నా మందుల వివరాల నమోదుకు ఎలాంటి ఇబ్బంది కలగదు. అందుబాటులో ఉన్న వారెవరైనా క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసే అవకాశం ఉంది. ఈ సాంకేతికతపై కుటుంబ, ఆరోగ్య సంక్షేమశాఖ కమిషనరేట్ అధికారులు సంబంధిత విధివిధానాలు రూపొందించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం తరువాత కొత్త విధానం అమలులోకి రానుందని ఉన్నాతాధికారులు అంటున్నారు.

**పలు రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు**

ప్రభుత్వ ఆసుపత్రులలో మందులపై క్యూఆర్ కోడ్‌లను ప్రవేశపెట్టడం ద్వారా నకిలీ మందులను అరికట్టడానికి, ఔషధాల లభ్యతను మెరుగుపరచడానికి, సరఫరాలో పారదర్శకతను పెంచడానికి ఒక ముఖ్యమైన అడుగుగా తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంది. దీనికోసం ప్రభుత్వం ఔషధాల వివరాలను క్యూఆర్ కోడ్‌ల ద్వారా అందించే సాఫ్ట్‌వేర్‌ను రూపొందించే పనిలో నిమగ్నమైంది. మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఈ దిశగా ఇప్పటికే చర్యలను అమలు చేస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులలోని ఔషధాల ప్యాకేజింగ్‌పై క్యూఆర్ కోడ్?ను తప్పనిసరి చేశాయి


డిమాండ్లను పరిష్కరించే వరకు

బంద్ కొనసాగిస్తాం

2లో..



మహిళా క్రికెట్ జట్టుకి

ప్రధాని సన్మానం..

3లో..




## రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు...

# 25 లక్షల దొంగవి

టీ మీడియా , నవంబర్ 5 ,ఢిల్లీ బ్యూరో : బిహార్ ఎన్నికల వేళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి అధికార బీజేపీ, ఎలక్షన్ కమిషన్‌లపై విరుచుకుపడ్డారు. గతేడాది హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో భారీ స్థాయిలో ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. 100 శాతం పక్కా ఆధారాలతో ఈ ఆరోపణలు చేస్తున్నానని అన్నారు . కాంగ్రెస్ గెలుపును ఓటమిగా మార్చేందుకు వ్యవస్థాగత స్థాయిలో అవకతవకలు చోటుచేసుకున్నాయని అన్నారు.'హర్యానాలో రెండు కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 25 లక్షల ఓట్లు నకిలీవే' అంటూ ఢిల్లీలో తాజాగా నిర్వహించిన పత్రికా సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. తన బృందం 5.21 లక్షల డూప్లికేట్ ఓటన్లు గుర్తించిందని అన్నారు. హర్యానాలోని ప్రతి ఎనిమిది ఓట్లలో ఒకటి నకిలీనేనని స్పష్టం చేశారుతన ఆరోపణలపై ఓ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ కూడా ఇచ్చారు. ఒక బ్రెజిల్ నటి ఫొటోతో, సీమా, స్వీటీ, సరస్వతి వంటి పలు పేర్లతో ఏకంగా 22 సార్లు నకిలీ ఓట్లు వేశారని అన్నారు.జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఎలక్షన్ కమిషన్ వర్గాలు రాహుల్ గాంధీ ఆరోపణల్ని కొట్టిపారేశాయి. ఎన్నికల సమయంలో ఓటర్ జాబితాపై ఒక్క అప్పీల్ కూడా రాలేదని గుర్తు చేశాయి. హర్యానాలో 90 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. అయితే, పంజాబ్ హర్యానా హైకోర్టులో మాత్రం కేవలం 22 ఎన్నికలకు సంబంధించిన పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అంటే, ఎన్నికల ఫలితాలకు న్యాయపరమైన సవాళ్లు పరిమితమనేందుకు ఇది సూచన అని ఈసీ వర్గాలు కామెంట్ చేస్తున్నాయి.

## శివనామస్మరణతో...

# మార్మోగిన శైవాలయాలు

### -రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ

**టీ మీడియా ,నవంబర్ 5,అమరావతి బ్యూరో :** కార్తిక పౌర్ణమి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. భక్తులతో శైవక్షేత్రాలు కిటకిటలాడాయి. మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. సముద్ర స్నానాలకు భక్తులు పోటెత్తారు. శివనామ స్మరణలో తరించారు. కార్తిక పౌర్ణమి వేళ రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పంచారామాల్లో ఒకటైన అమరావతి బాల చాముండీ సహిత అమరలింగేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.

ఘనంగా కార్తిక పౌర్ణమి పూజలు

తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు నదీస్నానాలు ఆచరించి అమరేశ్వ స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. పల్నాడు జిల్లాలో పేరుగాంచిన కోటప్పకొండలోని త్రికోటేశ్వరస్వామి దర్శనానికి అయ్యప్పలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి మహిళలు భక్తిని చాటుకున్నారు. జ్వాలాతోరణం కార్యక్రమం ఘనంగా జరిగింది. గురజాల మండలం దైద శ్రీ అమరలింగేశ్వర స్వామి బిలంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.పశ్చిమగోదావరి జిల్లాలోని పంచారామ క్షేత్రమైన భీమవరం సోమేశ్వరస్వామి ఆలయంలో కార్తిక పౌర్ణమి పూజలు ఘనంగా జరిగాయి. అశేష భక్త జనంతో ఆలయం కిటకిటలాడింది. పెద్దసంఖ్యలో మహిళలు పిండి దీపాలు వెలిగించి పూజలు చేశారు. సోమేశ్వర స్వామికి విశేష అభిషేకాలు జరిగాయి.

గోదారి తీరంలో ఆధ్యాత్మిక శోభ: కార్తిక పౌర్ణమి వేళ గోదావరి తీరంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడింది. రాజమహేంద్రవరంలోని గోదావరి స్నాన ఘట్టాలకు భక్తులు పోటెత్తారు. పుష్కర ఘాట్, సరస్వతి ఘాట్, కోటిలింగాల ఘాట్లలో పుణ్యస్నానాలు ఆచరించారు. గోదావరి మాతకు పూజలు చేసి దీపదానం చేశారు. శివనామస్మరణలతో ఘాట్‌లు మార్మోగాయి. ఉమా కోటి లింగేశ్వర స్వామిని దర్శించుకొని భక్తులు తరించారు.



శివనామ స్మరణలో మహిళలు

బాపట్ల జిల్లా చీరాల, పర్చూరులోని శివాలయాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. మార్టూరు మండలం జొన్నతాళిలోని శ్రీ గంగా పార్వతీ సమేత మహాకాళేశ్వరస్వామి ఆలయంలో కోటి దీపాలతో మహాశివ లింగాకృతి రూపంలో వెలిగించారు. కోటి దీపోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం కే.పల్లెపాలెం సముద్ర తీరం భక్త జన సంద్రంగా మారింది. భక్తి శ్రద్ధలతో స్నానాలాచరించిన మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. నెల్లూరులో ప్రసిద్ధి చెందిన మూలాపేట మూలస్థానేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ముగ్గులు వేసి కార్తిక దీపాలు వెలిగించిన మహిళలు ఓంకారాన్ని జపించారు.

కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ భక్త జనసంద్రంగా మారింది. సుప్రభాత హారతితో మొదలైన సముద్ర స్నానాలు సాయంత్రం వరకు కొనసాగాయి. కార్తిక దీపాలు వెలిగించి మహిళలు పూజలు చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ జరిగింది.శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం మండలం ఎందువలో ప్రసిద్ధి చెందిన కైలాసగిరి గిరి ప్రదక్షిణకు భక్తులు పోట్తెతారు. కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని ఏటా గిరి ప్రదక్షిణ నిర్వహిస్తారు. సుమారు 15 కిలోమీటర్ల మేర నడిచి వచ్చి కొండపై ఉన్న ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు.



## గెలవాలంటే క్రమశిక్షణ ముఖ్యం

### – ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

టీ మీడియా నవంబర్ 5: మెదక్ జిల్లా ప్రతినిధి:యువత గెలవాలంటే క్రమశిక్షణ ముఖ్యమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విద్యార్థులకు తెలియజేశారు. మెదక్ పట్టణంలోని స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా యువజనోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామి వివేకనంద చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో గెలవాలంటే క్రమశిక్షణ ఒక్కటే మార్గం అన్నారు. బట్టీ చదువులకు స్వస్తి చెప్పి విశ్లేషణాత్మకంగా చదవాలన్నారు. లక్ష్యం చేరాలంటే సోషల్ మీడియాను దూరంగా ఉంచాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మహిళా క్రికెట్లో భారత మహిళా జట్టు విజయం సాధించి 140 కోట్ల మంది భారతీయుల అభిమానాన్ని చురగోన్నారని గుర్తు చేశారు. యువతలో గెలుస్తానని తపన ఉండాలన్నారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశ క్రీడల్లో వెనుకంజులో ఉందన్నారు. ప్రతి వ్యక్తిలో యోగా నిత్యజీవితంలో భాగం కావాలన్నారు. యువకులు తల్లిదండ్రులు ఆశయాలని నెరవేరుస్తూ వాళ్ళ లక్ష్యాలను సాధించాలని కోరారు. తెలంగాణ నుంచి నిక్కత్ జరీన్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్, ప్రశంసా పత్రం అందించి, శలువతో ఎంపీ రఘు నందన్ రావు సత్కరించారు కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తి ఆత్మహత్య

**టీ మీడియా , నవంబర్ 5 , మల్కాజ్‌గిరి :** వివరాల్లోకి వెళ్లే.. మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో సింగిరెడ్డి మీన్ రెడ్డి (32) అనే వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లో పట్టుబడ్డాడు. దీంతో అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు తనతో వ్యవహరించిన తీరుతో మీన్ రెడ్డి మనస్తాపం చెందాడు. దీంతో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఎదుట ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నాడు.



మీన్‌రెడ్డిని దమ్మాయిగూడ వాసిగా పోలీసులు గుర్తించారు. అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లో 120 రీడింగ్ నమోదైనట్లుగా పోలీసులు వెల్లడించారు. కాగా, మీన్‌రెడ్డి ఆత్మహత్యపై అతని కుటుంబసభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వ్యవహరించిన తీరుతోనే మీన్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడని.. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆరోపిస్తున్నారు.

## ఎస్ఐ గా నాగరాజు, బాధ్యతలు

**టీ మీడియా , నవంబర్ 5 ,చిన్నంబావి:** మండల ఎస్ఐ గా నాగరాజు, బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పని చేస్తున్న జగన్ మోహన్, బదిలి పై వెళ్ళగా, నారాయణ పేట విఆర్ లో విధులు నిర్వర్తిస్తున్న నాగరాజు, బదిలి పై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు, మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా మండల ప్రజలు సహకరించాలని కోరారు. విధులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారి పై అయిన చర్యలు తప్పవని హెచ్చరించారు.





## సామాజిక కార్యకర్త నిరసన దీక్ష

**టీ మీడియా , నవంబర్ 5 ,ఊట్కూర్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడి తక్షణమే పత్తి రైతులనుఆదుకోవాలని సామాజిక కార్యకర్త హెచ్. నరసింహ డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలోని బిజ్వారం గ్రామానికి చెందిన నరసింహ బుధవారం గ్రామంలోని వివేకానంద విగ్రహం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఉదయం 10 గంటలకు నిరసన దీక్ష ప్రారంభించిన ఆయన మధ్యాహ్నం 4 గంటల వరకు తన దీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అధిక వర్షాలతో పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు కోలుకోలేని పరిస్థితి ఉందని, రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు స్పందించి పత్తి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పత్తి పంటను 20శాతం తేమతో కొనుగోలు చేసి ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ధర చెల్లించాలని, వరి, మొక్కజొన్న పంటలకు సైతం నష్టపరిహారం ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం సీసీఐ ద్వారా పత్తిని ఎకరాకు 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని కొత్త నిబంధనను తెరమీదికి తెచ్చిందని దీనిని వెంటనే విరమించుకొని ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.



## ఆలయ అభివృద్ధికి పొనుగోటి దంపతుల విరాళం

**టీ మీడియా,నవంబర్ 05,ఎండపల్లి :** మండలంలోని చెర్లపల్లి గ్రామంలోని శివపంచాయతన ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణం కొరకు మాజీ ఎంపీపీ పొనుగోటిశ్రీనివాసరావుదంపతులు 2,లక్షల20,వేలరూపాయలు అందజేశారు. బుధవారం ఆలయ ఉత్సవాల సందర్భంగా పొనుగోటి దంపతులకు ఆహ్వానం అందజేయగా, ఆలయనికి విచ్చేసిన దంపతులకు కమిటీ సభ్యులు గ్రామస్థులు ఘనంగా ఆహ్వానంపలికిశాల్వాలతో సత్కరించారు. ఆలయ ఉత్సవాల్లోపొనుగోటి దంపతులుపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంపతులకు మాజీ సర్పంచ్ మొగిలి దంపతుల చిత్ర పాఠాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చుక్క శంకర్ రావు, సర్పంచ్ మొగిలి, గ్రామస్థులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిట్‌లో ఉచిత 'గేట్' కోచింగ్

**టీ మీడియా,నవంబర్ 5,హనుమకొండ :** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్)లోని ఎస్సీ,ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో ఉచిత గేట్ కోచింగ్ తరగతులు నిర్వహించనున్నట్లు నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి తెలిపారు. ఈ కోచింగ్ వరంగల్ నిట్ విద్యార్థులతో పాటు వరంగల్ పరిసర ప్రాంతాల్లోని ఇతర ఇంజినీరింగ్ కాలేజీల విద్యార్థులకు కూడా అందుబాటులో




ఉంటుందని, ఈ తరగతులు అన్ని ఇంజినీరింగ్ శాఖలకు సంబంధించినట్లు పేర్కొన్నారు. కోర్సు 8 వారాలపాటు కొనసాగుతుందని, ఈనెల 17 నుంచి జనవరి 9 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ఇంజినీరింగ్ విద్యార్థులు గేట్ పరీక్షకు సమర్థవంతంగా సిద్ధం కావడానికి సహాయప డుతుందన్నారు. ఆసక్తిఉన్న విద్యార్థులు అప్లికేషన్ ఫారం నింపి తరగతులకు హాజరుకావచ్చని, దరఖాస్తు ఫారం, నియమాలు, నిబంధనలు, మరిన్ని వివరాలకు వరంగల్ నిట్ అధికారిక వెబ్‌సైట్‌లో నోటిఫికేషన్ విభాగాన్ని సందర్శించాలని కోరారు. ఇతర వివరాలకు విద్యార్థులు వరంగల్ నిట్ ఎస్సీ, ఎస్టీ సెల్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.




## వాన తగ్గినా క'న్నీళ్లు' ఆరలే

**టీ మీడియా,నవంబర్ 5,తిమ్మాపూర్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు అల్లకల్లోలం అవుతున్నారు. వాన తగ్గినప్పటికీ పొలంలో నీళ్లు వరద తగ్గకపోవడంతో పొలాలన్నీ వరదలో మగ్గిపోతున్నాయి. మరో ఒకటి రెండు రోజులు ఇలానే ఉంటే చేతికి వచ్చిన పంట వరి గొలుసు ముక్కిపోయే పరిస్థితి ఉన్నది. తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో పరిస్థితి గోరంగా మారింది. పర్లపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు మూడున్నర ఎకరాల్లో వరి సాగు చేయగా సోమవారం, మంగళవారం కురిసిన వర్షానికి వచ్చిన వరద పొలం నుండి వెళ్లిపోకపోవడంతో రైతుకు కన్నీళ్లే మిగిల్చుతున్నాయి. మరో వారం రోజుల్లో కోతకు వచ్చిన పొలం నీళ్ల పాలవడంతో రైతు కన్నీరు మున్నీరవుతున్నారు. వేల పెట్టుబడి పెట్టి నీళ్ల పాలవడంతో రైతుల బాధ వర్ణనాతీతంగా ఉన్నది. సీపీఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి వరద పొలాలను సందర్శించి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

# డిమాండ్లను పరిష్కరించే వరకు బంద్ కొనసాగిస్తాం

**టీ మీడియా , నవంబర్ 5 , హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య అధ్యక్షుడు రమేశ్‌బాబు ప్రభుత్వానికి తేల్చి చెప్పారు. గత నాలుగు రోజుల నుంచి బంద్ కొనసాగిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తమను చర్చలకు పిలిచిందని చెప్పారు. జేఎన్‌టీయూ, ఉస్మానియా యూనివర్సిటీల పరిధిలో నిర్వహిస్తున్న పరీక్షలను కళాశాలలు బహిష్కరించాయని, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ కమిషనర్ దేవసేన ఐఏఎస్ ఎంత వేధిస్తున్నా భరిస్తున్నామని తెలంగాణ ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య పేర్కొంది. ఆమెను వెంటనే విద్యాశాఖ నుంచి బదిలీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఐదారు సంవత్సరాల నుంచి ప్రైవేటు కాలేజీలకు బకాయిలను పే చేయకుండా ఇతర అన్నీ సంస్థలకు చెల్లిస్తుంది. ఇవన్నీ చూసిన మేము గత్యంతరం లేక రోడ్డు బాట పట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ కారణం చేత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నీ కాలేజీలు ఏకమై ఫతి అనే ఫెడరేషన్?ను ఏర్పర్చుకోవడం జరిగింది. ఫీజు రియింబర్స్?మెంట్?లో ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.10 వేల కోట్లలో వెంటనే 50 శాతం వెంటనే చెల్లించాలి"– రమేశ్‌బాబు, తెలంగాణ ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య అధ్యక్షుడు



అన్ని కళాశాలల అధ్యాపకులతో సభ తమకు ఫీజు బకాయిల్లో 50 శాతం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించే వరకు బంద్ కొనసాగించనున్నట్లు చెప్పారు. బషీర్‌బాగ్‌లోని ఎల్బీ స్టేడియంలో ఈనెల 8న కళాశాలల అధ్యాపకుల సభ నిర్వహిస్తామన్నారు. సుమారు 70 వేల మంది దీనికి హాజరవుతారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల పరిష్కారానికి కమిటీ వేయడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కానీ అనవసర వ్యక్తులను కమిటీ నుంచి తీసివేయాలని కోరారు. మూడు నెలలకు బదులు ఒక నెలలోనే కమిటీని నివేదిక అడగాలని, మార్చి నాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. కాలేజీలపై విజిలెన్స్ దాడుల్లో నియంతృత్వ ధోరణి కనిపిస్తోందని, ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే 10 లక్షల మంది విద్యార్థులతో భారీ సభ నిర్వహిస్తామని అన్నారు.

**50 శాతం నిధులను వెంటనే చెల్లించాలి**

గత్యంతరం లేకే రోడ్డుపైకి వచ్చామన్న ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ ఎన్నిసార్లు చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించట్లేదని అన్నారు. తమకు బంద్ తప్పా వేరే మార్గం లేదని తెలిపారు. మార్చి నాటికి ట్రస్ట్ బ్యాంక్ ద్వారా ఫీజ్ రియంబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. 10 వేల కోట్ల బకాయిలలో కనీసం 50 శాతం విడుదల చేయాలని విజ్ఞప్తి చ్జేశారు. బకాయిలను విడతల వారీగా 10 నెలల్లో చెల్లించాలని అన్నారు.

**సర్కారు మౌనం బాధగా ఉంది**

ప్రభుత్వం పాటించే నిశబ్దం తమకు బాధగా ఉందన్న విద్యాసంస్థల సమాఖ్య ఐదు సంవత్సరాల నుంచి ఉన్న బకాయిలను తీర్చాలని డిమాండ్? చేసింది. అన్ని కళాశాలల అధ్యాపకులను హైదరాబాద్ తీసుకువస్తామని, ఈ నెల 11 లేదా 12న విద్యార్థులతో సభ జరుపుతామని చెప్పింది. ప్రభుత్వం స్పందించకపోతే బంద్ ఇలానే కొనసాగుతుందని తేల్చి చెప్పింది.



## రేషన్ దారులకు సంచుల పంపిణీ

**టీ మీడియా, నవంబర్ 5,మందమర్రి:** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా అందించనున్న నాన్ ఓవెన్ సంచులను కాంగ్రెస్ నాయ కులు పంపిణీ చేశారు. మండలం లోని చిర్రకుంట గ్రామంలో బుధవారం రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన నాన్ ఓవెన్ సంచులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి అనేక అనేక పథకాలు ప్రవేశపెట్టి చిత్తశుద్ధితో అమలు చేస్తుంద న్నారు. నిరుపేదల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయ కులు కామెర బాలయ్య, పెద్దాల రాజయ్య, సంపత్ రావు, కొప్పుల రాములు, దుర్గం సుధాకర్, రామటెంకి తిరుపతి, ఉప్పులపు భూమయ్య, సిద్ధం భూమేష్, దుర్గం తిరుపతి, లు పాల్గొన్నారు

## విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

**-యుటిఎఫ్**

**టీ మీడియా, నవంబర్ 5,జోగులాంబ గద్వాల :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలవిద్యాధికారి మండలంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ మండల ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. జిల్లా విద్యా కార్యాలయం నుండి వెలువడిన వర్క్ అడ్జ స్ట్ మెంట్ జాబితాను బయటపెట్టకుండా మండల విద్యాధికారి తనకు అనుకూలమైన ఉపాధ్యాయులకు వారికి అనుకూలమైన బదులను



కేటాయించడం జరిగింది. బడిలో పిల్లల సంఖ్య ఆధారంగా వర్క్ అడ్జస్ట్ మెంట్చేయకుండా ఇష్టానుసరంగా వ్యవహరించారు . ఉపాధా,య సంఘాలలో ఒక సంఘంకు కొమ్ముకాస్తు ఇతర సంధిఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందో DSC 2024. ఉపాధ్యాయుల సర్వస్ బుక్స్ రాయకుండానేవారికి వార్షిక ఇంక్రిమెంట్ ఇవ్వడం జరిగింది. సర్వస్బుక్ గురించి ఉపాధ్యాయులు అడిగితే ఉపాధ్యాయులఅనుచితంగా పరుష పదజాలంతో పడుచున్నారు. ఉపాధ్యాయులు అనారోగ్యంతో ఉన్నప్పుడు సెలవుఅడిగితే మంజూరు చేయకుండా ఇబ్బంది చేస్తున్నారు. వీటి అన్నింటిపై విచారూ చేయాలని జిల్లా విద్యాశాఖధికారి గారికి ప్రాతి వైద్యం చేయడం జరిగింది. ఈ కారక్రమలోజిల్లా అధ్యక్షుడు రమేష్, ప్రధానకార్యదర్శి గోపాల్, ఉపాధ్యాక్షులు కుమారరాయుడు, జిల్లా కార్యదర్ములు బీసన్న, రాజశేఖర్ మండల బాతులు గోపి విష్ణ, అనిత పాల్గొన్నారు.

## యువకుడిపై హత్యాయత్నం

**టీ మీడియా,నవంబర్ 5,కుత్బుల్లాపూర్ :** ఓ రౌడీ షిటర్ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని జగద్గిరిగుట్ట బస్ స్టాండ్‌లో రోషన్ అనే యువకుడిపై హత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాల్ రెడ్డి అనే రౌడీ షీటర్, మరో దుండగుడు అందరూ చూస్తుండగానే కత్తితో రోషన్ అనే యువకుడిపై దాడి చేశారు. ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో హత్య యత్నానికి పాల్పడినట్లుపోలీసులు అనుమానిస్తున్నారు. తీవ్ర గాయాలపాలైన యువకుడు రోషన్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. సంఘటన స్థలానికి చేరుకున్న



పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. బాధితుడు రోషన్(26) సైతం బాలనగర్ పీఎస్ లో రౌడీషీటరే. హత్యాయత్నం చేసిన వ్యక్తి బాలేశ్వర్ రెడ్డి (23) జగద్గిరిగుట్ట పీఎస్ పరిధిలో రౌడీషీటర్‌గా ఉన్నాడు. బాలేశ్వర్ రెడ్డి ఫ్రెండ్ మహమ్మద్‌తో కలిసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. వీరు ముగ్గురు గంజాయి బ్యాచ్‌గా పేర్కొంటున్నారు. ఆర్థిక లావాదేవిలవల్లే ఈ హత్యాయత్నానికి దారి తీసినట్టు చెబుతున్నారు. కేసు దర్యాప్తులో మరిన్ని వివరాలు బయటకు వస్తాయని తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ రోషన్ ని జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో గల మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి పరిస్థితి విషమించడంతో గాంధీ హాస్పిటల్‌కు తరలించినట్టు పోలీసులు వెల్లడించారు.

## ఆర్థిక సహాయం అందించిన పొనుగోటి

**టీమీడియా,నవంబర్ 5, వెల్గటూర్ :** మండలంలోని శాకాపూర్ గ్రామానికీ చెందిన తనుగుల శ్రీనివాస్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, బీఫార్మసీ చదువుతున్న అతడి కుమార్తె వైశాలి పై చదువులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పొనుగోటీ శ్రీనివాసరావు రూ.20వేలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ఆపద్బాంధవుడిగా నిలిచారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు గ్రామస్థులు శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో జాడి రాజేశం, బొడ్డు రామస్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**టీ మీడియా ,నవంబర్ 4, మెదక్ జిల్లా ప్రతినిధి:** బుధవారం కోల్చారం మండల పరిధిలోని సంగయ్య పేట గ్రామా పరిధిలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. జిల్లాలో ఇప్పటివరకు 34,520 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్దేశించిన రిజిస్టర్లు నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా కలెక్టర్ స్వయంగా తేమశాతాన్ని పరిశీలించారు. కలెక్టర్



మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే సీరియల్ నెంబర్ల వారీగా ఎంత దాన్యం తెచ్చారు, ధాన్యం తేమ తెచ్చిన రోజు ఎంత ఉంది అనే వివరాలు రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కేటాయించిన మిల్లుకు ధాన్యాన్ని వెంటనే లోడ్ చేసి పంపించేయాలని సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సన్న రకం వరి ధాన్యాన్ని, దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారు మాత్రమే కొనుగోళ్ళ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు.

## కన్నుల పండుగగా కార్తీక వేడుకలు...!

**టీ మీడియా , నవంబర్ 5 ,బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవ స్థానంలో బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలు() కన్నుల పండుగగా జరిగాయి. ఉదయం 5 గంటల నుంచి భక్తులు బుగ్గ శివాలయానికి పోటెత్తారు. అశేషంగా తరలివచ్చిన భక్తులతో బుగ్గ ప్రాంతం సందడిగా మారింది. మహిళలు పెద్ద ఎత్తున కోనేటి స్నానాలు ఆచరించారు. దేవస్థానం ఎదురుగా గల శివలింగం, నందీశ్వర విగ్రహాల వద్ద మహిళలు భారీగా కార్తీక ఉసిరిక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజరాజేశ్వరునికి పలు రకాల నైవేద్యాలను



సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. శివ సత్తెల పూనకాలతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగింది. దేవాదాయ శాఖ అధికారులు సులభ, ప్రత్యేక దర్శన సౌకర్యాలను కల్పించారు. అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు జరిపించారు. భక్తాంజనేయ, నాగులమ్మ దేవాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. అశేషంగా తరలివచ్చిన భక్త జనం కోసం దాతలు అన్నదాన ఏర్పాట్లు చేపడుతున్నారు. దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్, అన్నదాన ట్రస్ట్ చైర్మన్ మాసాడి శ్రీదేవి శ్రీరాములు దంపతులు కార్తీక పౌర్ణమి ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## కాళ్లు నొక్కించుకున్న టీచరమ్మ
## సస్పెన్షన్ వేటు.. ఉత్తర్వులు జారీ

**టీ మీడియా , నవంబర్ 5 , శ్రీకాకుళం :** పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన లేడీ టీచర్ వారితో కాళ్లు పట్టించుకున్న ఘటన శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం బందపల్లి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో వెలుగు చూసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కన్నెర్ర చేసిన రాష్ట్ర ప్రభుత్వం సదరు టీచర్మపై సస్పెన్షన్ వేటు వేసింది. నిందితురాలిని శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం బందపల్లి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తున్న సుజాతగా తేల్చారు. కుర్చీలో కూర్చుని ఇద్దరు విద్యార్థినులతో ఆమె కాళ్లు పట్టించుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సర్వత్రా విమర్శలు వచ్చాయి. సదరు ఉపాధ్యాయురాలు ఎంతో హుందాగా సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ కుర్చీలో కూర్చొని ఉండగా.. ఆమె ముందు ఇద్దరు విద్యార్థినులు నేలపై మోకాళ్లపై కూర్చుని ఆమె కాళ్లు నొక్కడం వీడియోలో కనిపిస్తుంది. ఈ వీడియో చూసిన జనాలు సదరు ప్రధానోపాధ్యాయురాలి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెను వెంటనే విధుల నుంచి తొలగించాలంటూ డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేపాయి. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఉపాధ్యాయురాలు సుజాతను సస్పెండ్ చేస్తూ సీతంపేట ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. శ్రీకాకుళం జిల్లా బందపల్లి గిరిజన పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తున్న సుజాతను సస్పెండ్ చేసింది. అలాగే సుజాతపై విచారణ పూర్తయ్యే వరకూ ఆమెపై సస్పెన్షన్ విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.




## నేరాల నియంత్రణలో
## సీసీ కెమెరాల పాత్ర కీలకం

**- ప్రారంభోత్సవంలో ఎస్ఐ రవికుమార్**

**టీ మీడియా , నవంబర్ 5 ,ముత్తారం:** మండలంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని ఎస్సై రవికుమార్ అన్నారు. మండల కేంద్రాల్లోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద దాతల సహకారంతో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. వివిధ ప్రాంతల నుండి గుర్తు తెలియని వ్యక్తులు మండలంలోకి వచ్చి ఎవరు లేని ఇండ్లల్లో, షాపులలో, రోడ్ల పై వెళ్ళుతున్న ఆడవారి మేడలోనుండి బంగారపు అభరణాలు దొంగతనాలకు పాల్పడుతున్నారని, ఇక నేరాల నియ%శీ%త్రణ కొరకు, ప్రజల భద్రత దృశ్య ముందస్తు చర్యగా మండల కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తాలో స్తానిక షాప్ ల యాజమాన్యం వారి సహకారంతో 4 సిసి కెమెరాలను కమ్యూనిటీ పోలీసింగ్ క్రింద ఏర్పాటు చేశామని ఎస్ఐ తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో షాపు యాజమాన్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిప్పాయపల్లిలో దేవాలయ భూములు వేలంపాట

**టీ మీడియా , నవంబర్ 5 ,పెబ్బేరు:** పెబ్బేరు మండలం తిప్పాయపల్లి గ్రామంలో బుధవారం ఆంజనేయ స్వామి దేవాలయ భూములు 23 ఎకరాలు ఇట్టి భూమిని ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం రోజున బహిరంగవేలం వేయాలని నిర్ణయించారు ఈ వేలం పాటలో పాల్గొనేవారు 25 వేల సెక్యూరిటీ డిపాజిట్ చేయాలని అన్నారు ఇందులో అత్యధిక వేలం పాట పాడిన వారు దానిలో సగం 50 శాతం వెంటనే చెల్లించాలని చెప్పారు ఈ బహిరంగ వేలంలో ఎవరైనా పాల్గొనవచ్చని అన్నారు






## గంజాయి బ్యాచ్ ఆగడాలు

**-అడ్డు వచ్చిన వారిపై దాడు లు**

**టీ మీడియా , నవంబర్ 5 ,రంగారెడ్డి:** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రబొడ కాలనీలో గంజాయి గ్యాంగ్ రెచ్చిపోయింది. పార్క్ చేసిన కార్ అద్దాలు ధ్వంసం చేసి హంగామా చేసింది. ఈ విషయమై ప్రశ్నించిన యజమానితో గంజాయి బ్యాచ్ దురుసుగా ప్రవర్తించింది. 'నాకు పగలగొట్టాలని అనిపించింది అందుకే పగలగొట్టాను' అంటూ దురుసుగా సమాధానం ఇచ్చిన ఆ బ్యాచ్.. అవసరమైతే కారు మొత్తం తగలబెడతాము అంటూ బెదిరింపులకు పాల్పడింది. అడ్డు వచ్చిన వారిపై దాడులకు పాల్పడుతూ హల్‌చల్ చేసింది. దీంతో గంజాయి బ్యాచ్ ఆగడాలపై స్థానికులు పోలీసులకు ఫోన్ కాల్ చేసి సమాచారం ఇచ్చారు.అయితే ఫిర్యాదు చేస్తేనే వస్తామని ఇన్స్‌పెక్టర్ క్యాస్ట్రో వింత సమాధానం ఇచ్చారు. దీంతో పోలీసుల తీరుపై ఎర్రబొడ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులు నమోదు కాకుండా లీడర్లు సముదాయిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కాగా.. ఎర్రబొడలో బీరప్ప గుడి మెట్లపై కొందరు వ్యక్తులు మద్యం సేవించి బీర్ బాటిల్స్ అక్కడే పడేస్తున్న పరిస్థితి. ఈ విషయంపై ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడంలేదంటూ స్థానికులు ఆరోపించారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. పలువురు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించింది. గంజాయి బ్యాచ్ వెకిలి సైగలతో మహిళలు ఆవేదనకు గురైన పరిస్థితులు ఉన్నాయి. అయితే ఇప్పుడు తాజాగా గంజాయి బ్యాచ్ చేసిన ఆగడాలపై సమాచారం అందించినా కూడా ఇప్పటికీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోకపోవడంతో స్థానికులు ఫైర్ అవుతున్నారు.




## డివైడర్‌పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు.


**. బెంబేలెత్తిన ప్రయాణికులు**

**టీ మీడియా , నవంబర్ 5 ,సంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బస్సు ప్రమాదం ఘటన ఎంతటి విషాదాన్ని నింపిందో అందరికీ తెలిసిందే. బస్సును టిప్పర్ లారీ ఢీకొట్టడంతో అందులోని కంకర బస్సులో పడి దాదాపు 19 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన మరువక ముందే తెలంగాణలో మరో ప్రమాదం చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లాలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. దీంతో బస్సులోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.
జాతీయ రహదారి 65 సమీపంలో పటాన్‌చెరు మండలం ముత్తంగి వద్ద ఆర్టీసీ బస్సుకు ప్రమాదం జరిగింది. ముందు ఉన్న కారును తప్పించబోయి బ్రేక్ ఫెయిల్ అవడంతో బస్సు డివైడర్‌పైకి దూసుకెళ్లి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే ప్రయాణికులు ఎవరూ కూడా గాయపడకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాదానికి గురైన బస్సు మేడ్చల్ డిపోకు చెందింది. మేడ్చల్ నుంచి ఇస్నాపూర్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే పటాన్‌చెరు పోలీసులు సంఘటనా స్థలికి చేరుకున్నారు. బస్సులో సాంకేతిక లోపం కారణంగా ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు. అయితే ఆర్టీసీ బస్సులకు వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.

## కరెంటు వైర్ తెగిపడటం చూసి లైన్మెన్ పిలిపించి కరెంట్ వైర్లను తొలగించారు

**యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్ ని అభినందించిన రైతులు, లైన్ మెన్లు**


**టీ మీడియా , నవంబర్ 5 ,ముదిగొండ :** ముదిగొండలో రైతులు పొలాలకు వెళ్లే దారిలో కరెంటు వైర్ తెగిపోవడం జరిగింది. అదే సమయానికి యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్ NHRC ముదిగొండ మండల అధ్యక్షులు అటుగా వెళ్తూ కరెంటు వైర్ తెగిపడటం చూసి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు కాల్ చేసి లైన్మెన్ పిలిపించి కరెంట్ వైర్లను తొలగించారు. అది చూసిన రైతులు అలాగే కరెంటు లైన్ మెన్లు కూడా వెంటనే మీరు మాకు కాల్ చేసి మంచి పని చేశారని యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్ ని అభినందించారు.



## కోలిండియా పోటీల్లో రాణించాలి

**ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ..**

**టీ మీడియా, నవంబర్ 5,మందమర్రి:** పట్టణంలోని సీఈఆర్ క్లబ్ లో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యుపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సింగరేణి స్థాయి సాంస్కృతిక పోటీలు బుధవారం ముగిశాయి. సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాలోని కళాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కళా ప్రదర్శనలు ఆధ్యాంతం వీక్షకులను విశేషంగా అలరించాయి. పోటీల అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ఏరియా ఉన్నతాధికారులు, యూనియన్ ప్రతినిధులతో కలిసి హాజరై, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి కళాకారులు, క్రీడాకారులు కోలిండియా స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో, సాంస్కృత కార్యక్రమాల్లో రాణించి, సింగరేణి ఖ్యాతిని చాటాలని తెలిపారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల ఉద్యోగుల సంక్షేమ కొరకు నిరంతరం కృషి చేస్తూ, ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని వివరించారు. ఉద్యోగుల ఆరోగ్య విషయంలో, శారీరక, మానసిక ఉల్లాసం కొరకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కంపెనీ లెవెల్ సాంస్కృతిక పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. గెలుపొందిన కళాకారులు కోలిండియా స్థాయి పోటీల్లో తమ ప్రతిభ ప్రావీణ్యాలను కనబరిచి, బహుమతులు సాధించి, సింగరేణికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని కోరారు. ఫోక్ డాన్స్ లో మందమర్రి, బెల్లంపల్లి ఏరియా ఎన్ శ్రీనివాస్ బృందం మొదటి బహుమతి గెలుపొందడం సంతోషకరమని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా క్రీడల గౌరవ కార్యదర్శి, సీనియర్ పిఓ ఎం కార్తీక్, ఏరియాల క్రీడా సూపర్వైజర్లు డి జాన్ వెస్లీ, సిహెచ్ అశోక్, ఎం నరేందర్ రెడ్డి, పరస శ్రీనివాస్, హెచ్ రమేష్, ఏరియా క్రీడల సంయుక్త కార్యదర్శి శివకృష్ణ, అన్ని ఏరియాల కల్చరల్ కోఆర్డినేటర్లు, కళాకారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# మరో కబడ్డీ ప్లేయర్ హత్య



### • లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పనే

**టీ మీడియా , నవంబర్ 5 , ఢిల్లీ బ్యూరో :** పంజాబ్ లూధియానాలో కబడ్డీ ఆటగాడు గుర్విందర్ సింగ్?ను (23) గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. సోమవారం రాత్రి నలుగురు దుండగులు జరిపిన కాల్పుల్లో గుర్విందర్ మరణించగా, అతడి స్నేహితుడు గాయపడ్డాడు. ఈ మేరకు పోలీసులు తెలిపారు. అయితే ఈ హత్యను తామే చేశామని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. దీనికి సంబంధించిన పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే ఇది నిజంగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పోస్టు చేసిందా? లేదా? అనేది అధికారికంగా ధృవీకరణ కావాల్సి ఉంది. కాగా, వారం వ్యవధిలో కబడ్డీ ప్లేయర్స్?ను లక్ష్యంగా చేసుకుని జరిగిన రెండో హత్య ఇది. దీంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం**

మంకీ గ్రామానికి చెందిన కబడ్డీ ఆటగాడు గుర్విందర్ సింగ్, తన స్నేహితులు ధర్మవీర్ సింగ్, లవ్ ప్రీత్ సింగ్‌లతో కలిసి సోమవారం రాత్రి 9 గంటల సమయంలో ఒక దుకాణం బయట నిల్చొన్నాడు. అప్పుడు ముసుగు ధరించిన దుండగులు మోటార్ బైక్‌లపై వచ్చి గుర్విందర్, అతడి స్నేహితులపై తుపాకీలతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో గుర్విందర్, ధర్మవీర్ తీవ్రంగా గాయపడ్డారు. లవ్ ప్రీత్ సురక్షితంగా బయటపడ్డాడు. గాయపడిన గుర్విందర్, ధర్మవీర్?ను సమ్రాలాలోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడ వైద్యులు వారిని చండీగఢ్ పీజీఐకి రిఫర్ చేశారు. చండీగఢ్ పీజీలో చికిత్స పొందుతూ గుర్విందర్ మరణించగా, ధర్మవీర్?కు చికిత్స కొనసాగుతోంది.

**మాకు ఎవరితో శత్రుత్వం లేదు**

మరోవైపు గుర్విందర్ సింగ్ తండ్రి రాజేంద్ర సింగ్ ఈ ఘటనపై స్పందించారు. దుండగులు గుర్విందర్ కడుపుపై, అతడి స్నేహితుడు ధర్మవీర్ కాలిపై కాల్పులు జరిపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో గుర్విందర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని వెల్లడించారు. నిందితులను త్వరగా పట్టుకోవాలని పోలీసులను కోరారు. తమకు ఎవరితోనూ శత్రుత్వం లేదన్నారు. మరోవైపు, కబడ్డీ ప్లేయర్?ను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని గ్రామస్థులు సైతం డిమాండ్ చేశారు. ఈ హత్యకు పాల్పడినవారిని అరెస్ట్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.కాగా, కబడ్డీ ప్లేయర్?పై కాల్పుల సమాచారం అందుకున్న సమ్రాలా పోలీసులు బృందం ఘటనాస్థలికి చేరుకుంది. ఈ హత్యపై దర్యాప్తు చేపడుతోంది. కాగా, మంకీ గ్రామంలోని వంతెనపై ముగ్గురు యువకులు నిల్చొని ఉండగా, నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు ముఖానికి ముసుగులు వేసుకుని కాల్పులు జరిపారని ఎస్పీ ఖన్నా పవన్ జిత్ తెలిపారు. ఇద్దరు యువకులపై కాల్పులు జరగ్గా, ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని పేర్కొన్నారు. గాయపడిన యువకులను మొదట సమ్రాలా ఆస్పత్రికి, ఆ తరువాత చండీగఢ్‌లోని పీజీఐకి తరలించారని వెల్లడించారు. నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్?లను పరిశీలిస్తున్నామన్నారు. నిందితులను త్వరలో అరెస్టు చేస్తామని స్పష్టం చేశారు.

**పోస్టులో ఏం ఉన్నదంటే?**

అయితే, గుర్విందర్ సింగ్‌ను తామే హత్య చేశామని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్?కు చెందిన 'అన్మోల్ బిష్ణోయ్' పేరుతో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్?లో ఓ పోస్ట్ పెట్టారు. ఆ పోస్ట్‌లో కరణ్ మధ్ పుర్, తేజ్ చక్ ఈ హత్య చేశారని అందులో పేర్కొన్నారు. ఈ హత్యకు గ్యాంగ్ సభ్యులు హ్యారీ బాక్సర్, ఆర్జూ బిష్ణోయ్ బాధ్యత వహిస్తారని వెల్లడించారు. మరోవైపు, మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. హత్య కేసు దర్యాప్తును ముమ్మరం చేపట్టారు. స్పెషల్ దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు.

**వారం వ్యవధిలో ఇద్దరు కబడ్డీ ప్లేయర్ల హత్య**

ఇటీవలి కాలంలో పంజాబ్?లోని కబడ్డీ ప్లేయర్స్ టార్గెట్?గా హత్యలు జరుగుతున్నాయి. అక్టోబర్ 31న లూధియానాలోని జాగ్రావ్ ప్రాంతానికి చెందిన కబడ్డీ ఆటగాడు తేజ్ పాల్ సింగ్ హత్యకు గురయ్యాడు. తేజ్ పాల్ సింగ్, తన స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తుండగా అతడిపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపి చంపేశారు. ఈ హత్య కేసు దర్యాప్తు కొనసాగుతోంది. అయితే తేజ్ పాల్ సింగ్ హత్య జరిగి వారం రోజులు కూడా అవ్వకముందే మరో కబడ్డీ ప్లేయర్ హత్యకు గురయ్యాడు. దీంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్యాంగ్ వార్ హింస పెరిగిపోయిందని ఆందోళన చెందతున్నారు.

## మహిళా క్రికెట్ జట్టుకి ప్రధాని సన్మానం..

**గొప్ప విజేతగా నిలిచారంటూ ప్రశంస**



**టీ మీడియా, నవంబర్ 5,ఢిల్లీ బ్యూరో:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం లోక్ కల్యాణ్ మార్గ్‌లోని తన నివాసంలో మహిళల ప్రపంచ కప్ విజేత జట్టును ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి జట్టును అభినందిస్తూ, టోర్నమెంట్‌లో వరుసగా మూడు ఓటముల తరువాత అద్భుతంగా పునరాగమనం చేసి గెలిచిన తీరును ప్రశంసించారు. సోషల్ మీడియాలో ఎదురైన ట్రోలింగ్‌ను తట్టుకుని విజయాన్ని సాధించడం నిజంగా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం లోక్ కల్యాణ్ మార్గ్‌లోని తన నివాసంలో మహిళల ప్రపంచ కప్ విజేత జట్టును ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి జట్టును అభినందిస్తూ, టోర్నమెంట్‌లో వరుసగా మూడు ఓటముల తరువాత అద్భుతంగా పునరాగమనం చేసి గెలిచిన తీరును ప్రశంసించారు. సోషల్ మీడియాలో ఎదురైన ట్రోలింగ్‌ను తట్టుకుని విజయాన్ని సాధించడం నిజంగా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ.. "2017లో ట్రోఫీ లేకుండా మోదీ గారిని కలిసాం. ఈసారి ట్రోఫీతో కలిసి కలవడం గర్వంగా ఉంది. ఇక మోదీ గారిని తరచూ కలిసేలా విజయాలు సాధిస్తాం" అని అన్నారు.జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ.. "2017లో ట్రోఫీ లేకుండా మోదీ గారిని కలిసాం. ఈసారి ట్రోఫీతో కలిసి కలవడం గర్వంగా ఉంది. ఇక మోదీ గారిని తరచూ కలిసేలా విజయాలు సాధిస్తాం" అని అన్నారు.వైస్ కెప్టెన్ స్మృతి మంధాన మాట్లాడుతూ, "మోదీ గారు ఎప్పుడూ మమ్మల్ని ప్రోత్సహిస్తూనే ఉన్నారు. ఆయన దేశంలోని అన్ని రంగాల్లో మహిళలకు స్ఫూర్తి" అని తెలిపారు.వైస్ కెప్టెన్ స్మృతి మంధాన మాట్లాడుతూ, "మోదీ గారు ఎప్పుడూ మమ్మల్ని ప్రోత్సహిస్తూనే ఉన్నారు. ఆయన దేశంలోని అన్ని రంగాల్లో మహిళలకు స్ఫూర్తి" అని తెలిపారు.దీప్తి శర్మ మాట్లాడుతూ "2017లో మోదీ 'కష్టపడి పనిచేస్తే మీ కలలు నిజమవుతాయి' అని చెప్పిన మాటలు గుర్తున్నాయని చెప్పారుఈ సందర్భంగా ప్రధాన మంత్రి.. దీప్తి శర్మ చేతిపై ఉన్న భగవాన్ హనుమాన్ టాటూ, ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో 'జై శ్రీరామ్' రాసిన విషయాన్ని ప్రస్తావించారు. దీప్తి అవి నాకు శక్తినిస్తాయి అని చెప్పింది.దీప్తి శర్మ మాట్లాడుతూ "2017లో మోదీ గారు 'కష్టపడి పనిచేస్తే మీ కలలు నిజమవుతాయి' అని చెప్పిన మాటలు గుర్తున్నాయని చెప్పారు ఈ సందర్భంగా ప్రధాన మంత్రి.. దీప్తి శర్మ చేతిపై ఉన్న భగవాన్ హనుమాన్ టాటూ, ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో 'జై శ్రీరామ్' రాసిన విషయాన్ని ప్రస్తావించారు. దీప్తి "అవి నాకు శక్తినిస్తాయి" అని చెప్పింది.హర్మన్‌ప్రీత్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. "ఎలా ఎప్పుడూ ప్రజంట్‌పైనే ఫోకస్ పెడతారు?" అని అడగగా.. "అది నా జీవనశైలిలో భాగమైపోయింది, అలవాటైపోయింది" అని మోదీ సమాధానమిచ్చారు.హర్మన్‌ప్రీత్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. "ఎలా ఎప్పుడూ ప్రజంట్‌పైనే ఫోకస్ పెడతారు?" అని అడగగా.. "అది నా జీవనశైలిలో భాగమైపోయింది, అలవాటైపోయింది" అని మోదీ సమాధానమిచ్చారు.మోదీ 2021లో ఇంగ్లాండ్‌పై హర్లీన్ పట్టిన అద్భుత క్యాచ్ గురించి కూడా ప్రస్తావించారు. అప్పట్లో దానిపై సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు.హర్మన్‌ప్రీత్ ఫైనల్ మ్యాచ్ తర్వాత బంతిని జేబులో వేసుకున్న విషయంపై మోదీ గారు చర్చించగా.. ఆమె "ఆ బంతి నా వైపు రావడం అదృష్టం. అందుకే దాన్ని జ్ఞాపకంగా ఉంచుకున్నాను" అని చెప్పింది.మోదీ 2021లో ఇంగ్లాండ్‌పై హర్లీన్ పట్టిన అద్భుత క్యాచ్ గురించి కూడా ప్రస్తావించారు. అప్పట్లో దానిపై సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. హర్మన్‌ప్రీత్ ఫైనల్ మ్యాచ్ తర్వాత బంతిని జేబులో వేసుకున్న విషయంపై మోదీ గారు చర్చించగా.. ఆమె "ఆ బంతి నా వైపు రావడం అదృష్టం. అందుకే దాన్ని జ్ఞాపకంగా ఉంచుకున్నాను" అని చెప్పింది.అమంజోత్ కౌర్ పట్టిన ఫేమస్ క్యాచ్ గురించి కూడా ప్రధాన మంత్రి మాట్లాడారు. ఆ క్యాచ్ కొంచెం ఫంబుల్ అయినా, చివరికి అద్భుతంగా పట్టిన విధానం నచ్చిందని అన్నారు. "బంతిని పట్టేటప్పుడు మీరు బంతిని చూస్తారు, కానీ పట్టిన తర్వాత ట్రోఫీని చూసి ఉండాలి" అని మోదీ నవ్వుతూ చెప్పారు.క్రాంతి గౌడ్ మాట్లాడుతూ "నా తమ్ముడు మోదీ అభిమానిగా ఉన్నాడు" అని చెప్పగా, ప్రధాన మంత్రి వెంటనే "అయితే మీ కుటుంబంతో ఒకసారి కలవాలి" అంటూ ఆహ్వానం పలికారుఅమంజోత్ కౌర్ పట్టిన ఫేమస్ క్యాచ్ గురించి కూడా ప్రధాన మంత్రి మాట్లాడారు. ఆ క్యాచ్ కొంచెం ఫంబుల్ అయినా, చివరికి అద్భుతంగా పట్టిన విధానం నచ్చిందని అన్నారు. "బంతిని పట్టేటప్పుడు మీరు బంతిని చూస్తారు, కానీ పట్టిన తర్వాత ట్రోఫీని చూసి ఉండాలి" అని మోదీ నవ్వుతూ చెప్పారు. క్రాంతి గౌడ్ మాట్లాడుతూ "నా తమ్ముడు మోదీ గారి అభిమానిగా ఉన్నాడు" అని చెప్పగా, ప్రధాన మంత్రి వెంటనే "అయితే మీ కుటుంబంతో ఒకసారి కలవాలి" అంటూ ఆహ్వానం పలికారు.

ప్రధాన మంత్రి మహిళా క్రీడాకారిణులను 'ఫిట్ ఇండియా' సందేశాన్ని దేశవ్యాప్తంగా యువతిలోకి తీసుకెళ్లాలని సూచించారు. స్థూలకాయం పెరుగుతున్న సమస్యను ప్రస్తావిస్తూ, శారీరక దారుఢ్యం ఎంతో ముఖ్యమని చెప్పారు. అలాగే, వారు చదివిన పాఠశాలలకు వెళ్లి విద్యార్థులను ప్రేరేపించాలని సూచించారు.

ప్రధాన మంత్రి మహిళా క్రీడాకారిణులను 'ఫిట్ ఇండియా' సందేశాన్ని దేశవ్యాప్తంగా యువతిలోకి తీసుకెళ్లాలని సూచించారు. స్థూలకాయం పెరుగుతున్న సమస్యను ప్రస్తావిస్తూ, శారీరక దారుఢ్యం ఎంతో ముఖ్యమని చెప్పారు. అలాగే, వారు చదివిన పాఠశాలలకు వెళ్లి విద్యార్థులను ప్రేరేపించాలని సూచించారు.

## పంట పొలాలకు మట్టి రోడ్డు





**టీ మీడియా ,నవంబర్ 5,టేక్మాల్:** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం లోబొద్మట్ పల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మట్టి రోడ్డు పట్టుకపోవడం జరిగింది .బోద్మట్ పల్లి-బర్దిపూర్ వ్యవసాయ పొలాలకు మట్టి రోడ్డు నిర్మాణం పనులు పూర్తయ్యాయిఅలాగే శాశ్వత బ్రిడ్జి పనులకి కూడా నిధులు మంజూరు చేసి గుండు వాగులో లో ఉన్న పొదలు,చెట్లు తీయాలని రైతులు కోరారు.మట్టి రోడ్డు ఇది తమ కల అని 40 ఏళ్లుగా వానాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడ్డామని తమ కోరిక నెరవేర్చిన మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి,కలెక్టర్ కి అధికారులకి, గ్రామకాంగ్రెస్ అద్యక్షుడు శంకరప్పకి రైతులు సంగమేశ్వర్రెడ్డి, ఈశ్వరప్ప,అగమప్ప, కున్నదొడ్డి బాలరాజు, జి.వీరప్ప, నాగప్ప, ముద్దాపురం శ్రీశైలం,ముద్దాపురం వీరప్ప,గంగమొల్ల శంకరయ్య, కంకర శివశంకర్, కంకర చెన్నయ్య, భవాని వీరేశం, కంకర కుమార్ ,ప్రసాద్,రాజు, తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ స్థాయి పోటీల్లో గురుకుల విద్యార్థులు



**టీ మీడియా, నవంబర్ 5,లక్షెట్టిపేట :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ రామా కళ్యాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమా కల్యాణి మాట్లాడుతూ... మహబూబబాద్ జిల్లా నెల్లికుదురులో నిర్వహించిన రాష్ట్రస్థాయి షఉటింగ్ బాల్ పోటీల్లో లక్షెట్టిపేట గురుకుల నుంచి జమిడి ప్రవళిక అనే విద్యార్థిని 44వ జూనియర్ విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. నవంబర్ వరకు ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ లో జరగబోయే జాతీయ షఉటింగ్ బాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారని అన్నారు. ఈ విద్యార్థినికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన డి. రమాదేవి, సి.హెచ్.మమత లను ప్రిన్సిపాల్ అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

## బ్యాంకు అభివృద్ధికి సహకరిస్తా

**- మంత్రి పొన్నం ప్రభాకర్**



**టీ మీడియా, నవంబర్ 5,కరీంనగర్:** కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన పాలకవర్గానికి హామీ ఇచ్చారు. బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ పాలకర్గ సభ్యులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ నూతన పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలుపుతూ బ్యాంకును అగ్రగామిగా నిలపాలని సూచించారు. అనంతరం తనవెంట జూబ్లీహిల్స్ ప్రచారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ వద్దకు తీసుకువెళ్లి కొత్త పాలకవర్గ చైర్మన్, సభ్యులను మంత్రి పరిచయం చేశారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ వారిని అభినందించారు.



## మా సమస్యను జర పట్టించుకోండి సార్.

**-పలు గ్రామాల ప్రజలు ధర్నా**

**టీ మీడియా నవంబర్ 5, మెదక్ జిల్లా ప్రతినిధి:** శివంపేట మండల కేంద్రంలోని పోతుల బోగోడ గ్రామం లోసుగుణ పౌల్ట్రీ ఫారమ్ నుండి వెలువడే తీవ్ర దుర్వాసనతో పొతులగుడ గ్రామ ప్రజలు తీవ్రంగా బాధపడుతున్నారు. సుగుణ ఫారమ్‌ను తరలించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ధర్నా చేశారు. గ్రామానికి సమీపంలో ఉన్న ఈ యూనిట్ వల్ల పర్యావరణ మాటుపడుతోందని, ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని నిరసనకారులు ఆరోపించారు.దుర్వాసనతో దినచర్యలు భగ్గమయ్యాయి: ఫారమ్ వల్ల రోజంతా కుళ్ళిన మాంసం, వ్యర్థాల వాసన వ్యాపిస్తుందని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వ్యవసాయానికి హాని ఫీడ్ ఫ్యాక్టరీ వల్ల నేల, నీటివనరులుకలుషితమవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వచర్య కోసం ఫారమ్‌ను గ్రామం నుండి 5 కిలోమీటర్ల దూరంలోకి తరలించాలని, లేకుంటే దాన్ని మూసివేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో దీపోత్సవం

**-భారీగా హాజరైన భక్తులు**

**-హాజరైన సుహాసిని రెడ్డి, ఆంజనేయులు గౌడ్**



**టీ మీడియా, నవంబర్ 5, మెదక్ జిల్లా ప్రతినిధి:** కౌడిపల్లి మండలంలో ప్రసిద్ధిగాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ, దీపోత్సవం కార్యక్రమాన్ని కన్నుల పండగ నిర్వహించారు.ఆలయ ఈవో రంగారావు రేనోవేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అత్యంత భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ నిర్వహించారు భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారి సన్నిధిలో దీపాలు వెలిగించారు. మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మండల బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈవో రంగారావు జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి రేనోవేషన్ కమిటీ శ్రీనివాస్ రెడ్డి సభ్యులు ఆలయ మాజీ కమిటీ చైర్మన్ లు మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు ఏర్పాట్లు పర్యవేక్షించారు.స్థానిక ఎస్సై మురళి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తరలివచ్చిన ప్రముఖులు వివిధ గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.